క్లుప్తంగా

వరిలో తెగుళ్లపై రైతులకు అవగాహన

ముండ్లమూరు: వరి సాగులో తెగుళ్ల నివారణకు చేపట్టే చర్యలపై కృషి విజ్ఞాన కేంద్రం కీటక విభాగం శాస్త్రవేత్త జాహ్నవి రైతులకు అవగాహన కల్పించారు. మండలంలోని పెద ఉల్లగల్లులో వరి పంటను సీఎస్‌పురం కేబీఆర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులతో కలిసి మంగళవారం ఆమె పరిశీలించారు. క్షేత్ర పరిశీనలో భాగంగా వరిలో ఉల్లికోడు యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం వరిలో బ్యాక్టీరియా, ఆకు ఎండు, అగ్గి తెగులును గుర్తించారు. వాటి నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించి పలు సలహాలు, సూచనలు చేశారు.

పాఠశాలను తనిఖీ చేసిన స్పెషలాఫీసర్

తర్లుపాడు: మండలంలోని తాడివారిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలను స్పెషలాఫీసర్ పరమేశ్వరరావు మంగళవారం పరిశీలించారు. పాఠశాల రికార్డులు తనిఖీ చేశారు, మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు పెడుతున్న అన్నం, కూరలు పరిశీలించారు. నాణ్యమైన భోజనం పెట్టాలన్నారు. నాడు-నేడులో భాగంగా నిర్మిస్తున్న నూతన టాయిలెట్లు పరిశీలించారు. పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈయన వెంట ఎంపీడీవో నరసింహులు, ఏంఈవో సుజాత, ఏపీఎం పిచ్చయ్య ఉన్నారు.

స్త్రీనిధి రుణాల వసూళ్లపై దృష్టి పెట్టాలి

ముండ్లమూరు: స్త్రీనిధి రుణాల వసూళ్లపై సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలని స్త్రీనిధి మేనేజర్ పవన్‌కళ్యాణ్ సూచించారు. స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో మంగళవారం గ్రామ సంఘ సహాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గతంలో తీసుకున్న రుణాలు మొండి బకాయిలుగా పేరుకుపోయాయని తెలిపారు. వాటిని ఈ నెలాఖరుకు వసూళ్లు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ సంఘం వారీగా పెండింగ్ రుణాల వసూళ్లకు గ్రామ సంఘ ప్రతినిధులతో కలిసి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఏపీఎం హనుమంతరావు, సీసీ మోహనరావు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో సత్తాచాటిన మార్కాపురం విద్యార్థిని



స్వబీరా చాంద్‌ను అభినందిస్తున్న మల్లికార్జున్

మార్కాపురం: పట్టణానికి చెందిన షేక్ స్వబీరా చాంద్ మంగళవారం ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచినట్లు జ్ఞానశ్రీ అకాడమి డైరెక్టర్ మల్లికార్జునరావు విలేకరులకు తెలిపారు. 92.62 శాతం సాధించి ఐఐటీ అడ్వాన్స్‌కు అర్హత సాధించినట్లు పేర్కొన్నారు. ట్రిపుల్ ఐటీ, నిట్‌లో సీటు వస్తుందని చెప్పారు. విద్యార్థినిని ఆయన అభినందించారు.

అనుమలవీడు విద్యార్థి కూడా..

రాచర్ల: మండలంలోని అనుమలవీడు గ్రామానికి చెందిన షేక్ మహ్మద్ షానవాజ్ అనే విద్యార్థి జేఈఈ మైన్స్ పరీక్ష ఫలితాల్లో ఆల్ ఇండియా స్థాయిలో 99.90 శాతం మార్కులు సాధించాడు. అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించిన షేక్ మహ్మద్ షానవాజ్‌కు తల్లిదండ్రులు మహ్మద్ రఫీ, బేనజీర్‌తో పాటు గ్రామంలోని ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

చిల్లచెట్లలో ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు

దొనకొండ: స్థానిక కేజీబీవీ పాఠశాల వెనుక చిల్లచెట్ల మధ్య బాక్సుల కొద్దీ ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు కనిపించాయి. ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా పడవేయడం ఆలస్యంగా మంగళవారం వెలుగులోకి వచ్చింది. ప్రజారోగ్యానికి ఎంతో ఉపయోగపడే వాటిని వృథా చేసే వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ఖాతాలను ఎన్‌పీసీఐకి లింక్ చేయించుకోవాలి

కొమరోలు: ఉపాధి పనులు చేస్తున్న కూలీలు తమ బ్యాంక్ ఖాతాలను ఎన్‌పీసీఐకు లింక్ చేయించుకోవాలని ఏపీఓ మహాలక్ష్మి సూచించారు. మండలంలో 327 మంది ఉపాధి కూలీలు ఎన్‌పీసీఐ లింక్ చేయించుకోలేదని, ఉపాధి కూలీలు ఏ బ్యాంక్‌లో ఖాతాలు ఉంటే ఆ బ్యాంక్‌లో వెంటనే లింకు చేయించుకోవాలని, లేకు కూలి నగదు బ్యాంక్ ఖాతాలో జమ కాదని చెప్పారు.

రైస్‌మిల్లు వద్ద పోలీసుల కాపలా

మార్కాపురం: పట్టణ శివారులోని ఓ రైస్ మిల్లు వద్ద పోలీసులు, రెవెన్యూ అధికారులు కాపాలా ఉన్నారు. జిల్లాలోని పీసీపల్లి మండలంలో మంగళవారం బియ్యం లోడు లారీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల విచారణలో ఆ బియ్యం మార్కాపురంలోని రౌస్‌మిల్లుకు సంబంధించినవని తెలియడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. మిల్లు వద్ద పోలీసులు, రెవెన్యూ అధికారులను కాపలాగా ఉంచి మిల్లును మంగళవారం రాత్రి సీజ్ చేశారు. మిల్లును బుధవారం ఉదయం తెరిచే అవకాశం ఉంది. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

గృహ సారథులు..సంక్షేమ వారధులు

● ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి



గృహసారథులకు కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

పొదిలి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు చేర్చాల్సిన సైన్యం గృహసారథులని మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. శనివారం పొదిలి సాయి బాలాజీ కల్యాణ మండపంలో మండల పార్టీ అధ్యక్షుడు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ల అధ్యక్షుడు పేరం సుభాష్ చంద్రబోస్‌రెడ్డి ఆధ్వర్యంలో కొత్తగా ఎంపికైన గృహసారథులు, సచివాలయాల కన్వీనర్లు, వలంటీర్లతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డితో పాటు నియోజకవర్గ పరిశీలకుడు హబీబుల్లా హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలతో కలిగిన లబ్ధిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. ఒక్కో సచివాలయం పరిధిలో రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. మనమంతా జగనన్న సైనికులమని..రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మరోసారి విజయఢంకా మోగించేలా సచివాలయాల కన్వీనర్లు, జగనన్న గృహసారథులు జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా కలిసి సమష్టిగా కృషి చేయాలని కోరారు. ఇప్పటికే సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి వలంటీర్లు ద్వారా కుల, మతాలకు అతీతంగా అర్హులను గుర్తించి నేరుగా లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని చెప్పారు. గృసారథులతో వలంటీర్ల విధులకు ఏ మాత్రం ఆటంకం ఉండదని, వారికిచ్చే గౌరవం, ప్రాధాన్యం ఏ మాత్రం తగ్గదన్నారు. అయినా ప్రతిపక్షాలు బురద జల్లే ప్రయత్నం చేస్తున్నాయని, అటువంటి అపోహలు నమ్మవద్దని వలంటీర్లకు సూచించారు. అనంతరం గృహసారథులు, వలంటీర్లకు కిట్లు పంపిణీ చేశారు. లోకేష్ పాదయాత్ర ఎందుకు చేస్తున్నారో తెలియదని, ఆయన పాదయాత్ర చేసేందుకు అర్హతే లేదని ఎమ్మెల్యే కేపీ ఎద్దేవా చేశారు. జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి, మండల మహిళ అధ్యక్షురాలు పేరం వెంకటలక్ష్మి, మాదాలవారిపలెం సొసైటీ ప్రెసిడెంట్ బ్రహ్మారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జేమ్స్, నియోజకవర్గ వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు కొద్రుగుంట సుబ్బారావు, ఉలవా గోపి, రాములవీడు శ్రీను, పేరం కోదండరామిరెడ్డి, అంబవరపు నారాయనరెడ్డి పాల్గొన్నారు.

బాలికలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



భోజనం పరిశీలిస్తున్న మాధవీలత, ఎంఈఓ

దొనకొండ: స్థానిక కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న బాలికలపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా బాలికల విద్యాభివృద్ధి అధికారి (జీసీడీఓ) సీహెచ్ మాధవీలత పేర్కొన్నారు. కేజీబీవీ పాఠశాలను మంగళవారం ఆమె సందర్శించారు. ఈ నెల 2వ తేదీన 16 మంది బాలికలు అస్వస్థతకు గురైన నేపథ్యంలో ఉపాధ్యాయులను దానికి సంబంధించిన కారణాలు అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి చదువుతున్న విప్పర్ల సుప్రియ మృతి చెందిన కారణాలపై ఆరా తీశారు. మంగళగిరి ఎన్‌ఆర్‌ఐలో సుప్రియ ఆరోగ్యం క్షీణించి మృతి చెందటం చాలా బాధాకరమని ఆమె విచారం వ్యక్తం చేశారు. పిల్లలు అనారోగ్యానికి గురైతే వెంటనే సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లాలని సూచించారు. జిల్లాలో దొనకొండ కేజీబీవీకి మంచి పేరు ఉందని, బాలికలు ఎక్కువ శాతం చేరుతున్నారన్నారు. అనంతరం వంటగది, తరగతి గదులను పరిశీలించారు. కుకింగ్ నిర్వాహకులకు సూచనలు, సలహాలందించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. బాలికలతో కలిసి భోజనం చేశారు. ఆమె వెంట ఎంఈఓ ఎస్. సాంబశివరావు, ఇన్‌చార్జి ప్రత్యేకాధికారి అరుణ కుమారి పాల్గొన్నారు.

సర్పంచి బాధ్యతలు ఉప సర్పంచికి అప్పగింత



మాబీకి బాధ్యతల ఉత్తర్వులు అందిస్తున్న ఈఓఆర్డీ

తాళ్లూరు: వితలాపురం సర్పంచి బాధ్యతలు అధికారులు ఉప సర్పంచి షేక్ మాబీకి మంగళవారం అప్పగించారు. వితలాపురం సర్పంచి మారం ఇంద్రసేనారెడ్డి పంచాయతీ నిధుల దుర్వినియోగం చేయడంతో కలెక్టర్ దినేష్‌కుమార్ ఆయనపై మూడు నెలలు సస్పెన్షన్ వేటు వేశారు. అనంతరం పాలనపరమైన ఇబ్బందులు లేకుండా ఉప సర్పంచికి బాధ్యతలు అప్పగించారు. ఈఓఆర్డీ ఎన్‌యాప్రసన్నకుమార్, కో ఆప్షన్ మెంబర్ కరిముల్లా, గ్రామ కార్యదర్శి నూరుల్లా పాల్గొన్నారు.

వైభవంగా వేణుగోపాల స్వామి కల్యాణం



స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే కేపీ సతీమణి కల్పన

తర్లుపాడు: శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామి వారికి వైభవంగా కల్యాణోత్సవం నిర్వహించారు. ఉత్సవమూర్తులకు అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. వేదమంత్రాల మధ్య కల్యాణం కనుల పండువగా జరిపారు. ఎమ్మెల్యే సతీమణి కల్పన, ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, జెడ్పీటీసీ ఇందిర హనుమారెడ్డి దంపతులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై స్వామివారులను ప్రతిష్ఠించి బంగారు ఆభరణాలు, పూలతో అలకరించిన అనంతరం అర్చకులు వేద మంత్రాల మధ్య కల్యాణంను నిర్వహించారు. నిర్వాహకులు జవ్వాజి విజయభాస్కర్, ఈవో చెన్నకేశవరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మీసుబ్బయ్య, వెంకట శివకుమార్, కృష్ణమూర్తి, కోటేశ్వరరావు, వెంకట జగన్‌బాబు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

చెస్ పోటీల్లో పెదారికట్ల విద్యార్థిని ప్రతిభ



సిల్వర్ మెడల్‌తో అశ్వని, పీఈటీ షకీల

కొనకనమిట్ల: జిల్లా స్థాయిలో ఏపీ చెస్ అకాడమీ నారాయణ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో ఒంగోలులో నిర్వహించిన చెస్ పోటీల్లో మండలంలోని పెదారికట్ల జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని కుమ్మిత అశ్వని ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్ సాధించినట్లు పీఈటీ షకీల, హెచ్‌ఎం నరసింహారావు తెలిపారు. ఆ మేరకు పాఠశాలలో అశ్వనికి మెమొంటో అందజేసి అభినందన సభ నిర్వహించారు. ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన ఇగ్నైట్ యంగ్ మైండ్ ఆటల పోటీల్లో తమ పాఠశాల క్రీడాకారులు బహుమతులు సాధించారని పీఈటీ షకీల తెలిపారు.

క్రీడలు మానసిక వికాసానికి దోహదం



పోటీలు ప్రారంభిస్తున్న ఎంపీడీవో చందన

మార్కాపురం టౌన్: క్రీడలు మానసిక వికాసానికి దోహదపడాతాయని ఎంపీడీవో తోట చందన అన్నారు. మంగళవారం జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో క్రీడా పోటీలు ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడాలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని, క్రీడాకారులను గుర్తించి వారిలోని ప్రతిభను వెలికి తీసేందుకు పోటీలు ఉపయోగపడతాయన్నారు. నిర్వాహకుడు శ్రీధర సాయి సుబ్బారావును ఆమె అభినందించారు. వాలీబాల్, కబడ్డీకి చెందిన 16 టీమ్‌లు పాల్గొన్నట్లు సుబ్బారావు తెలిపారు. విజేతలకు హెచ్‌ఎం చంద్రశేఖరరెడ్డి బహుమతులు, సర్టిఫికెట్‌లు అందజేశారు. ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షుడు కె.రామకృష్ణ, పీఈటీలు వెంకటేశ్వర్లు, సోమశేఖర్, వినీత్, రామకృష్ణ పాల్గొన్నారు.

వివేకానంద కాలనీలో చోరీ

గిద్దలూరు రూరల్: పట్టణ శివారులోని వివేకానంద కాలనీలో ఓ ఇంట్లో చోరీ జరిగింది. ఈ సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. అందిన వివరాల ప్రకారం.. టీవీ మెకానిక్ శ్రీనివాసులు తన కుటుంబ సభ్యులతో కలిసి ఊరికి వెళ్లాడు. ఆ సమయంలో దొంగలు ఇంట్లోకి ప్రవేశించి ఆరు తులాల బంగారు ఆభరణాలు, రూ.20 వేల నగదు దోచుకెళ్లారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

ప్లాస్టిక్ నివారణపై అవగాహన సదస్సు నేడు

దొనకొండ: స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌రత్నకుమారి దేవానంద్ అధ్యక్షతన బుధవారం ప్లాస్టిక్ నివారణపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి పి.కృష్ణమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీ సభ్యులు, ఎంపీటీసీలు, వ్యాపారులు, వలంటీర్లు, గ్రామ ప్రజలు హాజరు కావాలని కృష్ణమూర్తి కోరారు.

పాములు కనిపిస్తే సమాచారమివ్వండి

● ఫారెస్ట్ రేంజ్ అధికారి విశ్వేశ్వరరావు



ఫారెస్టు రేంజి అధికారి విశ్వేశ్వరరావు

పెద్దదోర్నాల: ఎక్కడైనా పాములు కనిపిస్తే తమకు సమాచారమందించాలని పెద్దదోర్నాల ఫారెస్టు రేంజి అధికారి విశ్వేశ్వరరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పాములు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పొలాల్లో ఎలుకలను భక్షించేందుకు మాత్రమే పాములు వస్తాయని, వాటిని చంపకుండా 9398352381కు సమాచారమివ్వాలని కోరారు. అటవీశాఖకు చెందిన స్నేక్ క్యాచర్లు కేవలం జనవరి నెలలోనే నల్లమల అటవీ ప్రాంతంలోని పలు ప్రాంతాల్లో 164 పాములను బంధించినట్లు తెలిపారు. వాటిలో శ్రీశైలం ప్రాంతంతో 29, మార్కాపురం ప్రాంతంలో 86, యర్రగొండపాలెం ప్రాంతంలో 24, పెద్దదోర్నాల ప్రాంతంలో 9, విజయపురి సౌత్ ప్రాంతంలో 16 పాములను స్నేక్ క్యాచర్లు రెస్క్యూ చేశారని వివరించారు.

ఆ అవసరం వైఎస్సార్ సీపీ నేతలకు లేదు

మార్కాపురం: మండలంలోని వేములకోట ఇలాకాలో శ్మశాన భూమిని కబ్జా చేసినట్లు తమపై నిరాధార ఆరోపణలు చేయటం మంచిది కాదని గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు జంకె వెంకట నారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ చాగటి వెంకట నారాయణరెడ్డిలు స్పష్టం చేశారు. గ్రామానికి చెందిన కొందరు తాము శ్మశాన భూమిని ఆక్రమించినట్లు అధికారులకు అర్జీలు ఇచ్చారని, ఎలాంటి భూమిని తాము ఆక్రమించలేదని తెలిపారు. వేములకోట సర్వే నంబర్ 414/1లో ప్రభుత్వ భూమిని కొంత మంది ఆక్రమించుకున్నారని, తాము ఈ విషయమై రెవెన్యూ అధికారులకు తెలిపామన్నారు.

విద్యార్థుల వివరాలు ఆన్‌లైన్ చేయాలి



మాట్లాడుతున్న ఎస్ఎస్‌ఏ రాష్ట్ర అబ్జర్వర్ శ్రీధర్‌బాబు

పుల్లలచెరువు: నూతన విద్యా విధానంలో భాగంగా ప్రైవేట్ స్కూల్ విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఎస్ఎస్ఏ రాష్ట్ర పరిశీలకుడు ఎస్.శ్రీధర్‌బాబు సూచించారు. మంగళవారం ఆయన స్థానిక ఎమ్మార్సీలో సీఆర్పీ, కార్యాలయ సిబ్బందికి విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్ చేయడంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను పటిష్ఠంగా నిర్వహించేందుకు ఆరు విధానాలను అమల్లోకి తీసుకువచ్చిందన్నారు. అందులో భాగంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రైవేట్ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. మండల పరిధిలోని పాఠశాలల హెచ్‌ఎంలు రెండు రోజుల్లో వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా సీఆర్పీలు పర్యవేక్షించాలని చెప్పారు. కార్యక్రమంలో విద్యాశాఖ ఏఎస్ఓ కృష్ణకుమార్, సీఆర్పీలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థ పటిష్టానికి ప్రభుత్వం కృషి

త్రిపురాంతకం: విద్యా వ్యవస్థ పటిష్టానికి రాష్ట్ర ప్రభుత్వం ఆరు విధానాలను అమల్లోకి తెచ్చిందని ఎస్ఎస్ఏ రాష్ట్ర పరిశీలకుడు ఎస్.శ్రీదర్‌బాబు పేర్కొన్నారు. స్థానిక ఎమ్మార్సీలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో త్రిపురాంతకం, యర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాల్లో పర్యటించి ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల వివరాలు ఆన్‌లైన్ నమోదుపై అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేసేలా సీఆర్పీలు పర్యవేక్షించాలని చెప్పారు. జిల్లా విద్యాశాఖ ఏఎస్ఓ కృష్ణకుమార్, ఎంఐఎస్ కో ఆర్డినేటర్లు, సీఆర్పీలు ఆది నారాయణరెడ్డి, భవాని, చాంద్‌వలి, ఏడుకొండలు, శ్యామ్, దానిబాబు పాల్గొన్నారు.

పీఎంజీఎస్‌వైకి మూడు గ్రామాల ఎంపిక

ముండ్లమూరు: ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా అభివృద్ధి పనులు చేపట్టేందుకు మూడు గ్రామ పంచాయతీలు ఎంపికై నట్లు ఎంపీడీఓ కుసుమ కుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులో పోలవరం, శింగనపాలెం, వేములబండ గ్రామాలు ఉన్నాయన్నారు. ఆయా గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులు చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

ముండ్లమూరు: మండలంలోని వేముల, ముండ్లమూరు, పసుపుగల్లు గ్రామాల్లో చేపట్టిన ఉపాధి పనులను సీనియర్ క్వాలిటీ కంట్రోల్ డీఈ శాంతారావు మంగళవారం పరిశీలించారు. ఆయా గ్రామాల్లో చేపట్టిన పనులకు సంబంధించి కొలతలను ప్రత్యేకంగా పరిశీలించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా ఎంపిక చేసిన గ్రామాల్లో పర్యటించి సంబంధిత పనులకు కొలతలు చేపట్టారు. కొలతలలో వచ్చిన తేడాలకు సంబంధించిన నివేదికలను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట జేఈలు నాగరాజు, శివకృష్ణ, టీఏ అశోక్, ఈసీ ఈశ్వరీదేవి ఉన్నారు.

విద్యార్థుల వివరాలు నమోదు చేయాలి

తాళ్లూరు: మండలంలోని అన్ని ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలు ఉపాధ్యాయులు చైల్డ్ ఇన్ఫోలో ప్రీ ప్రైమరీ విద్యార్థుల వివరాలు నమోదు చేయాలని మండల విద్యాశాఖాధికారి జి. సుబ్బయ్య కోరారు. బుధవారం మధ్యాహ్నం లోపు అన్ని పాఠశాలలు తప్పనిసరిగా నమోదు చేయాలని కోరారు. అదే విధంగా ఎఫ్ఏ-3 పరీక్ష పత్రాలు బుధవారం ఉదయం 8 గంటలకు ఎంఆర్సీ కార్యాలయానికి వచ్చి తీసుకెళ్లాలని ఆయన కోరారు.

సమస్యల పరిష్కారానికే గడప గడపకు..!

● ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి



మహిళకు కరపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే కేపీ

మార్కాపురం: రాజకీయాలతో సంబంధం లేకుండా కుల, మత, వర్గాలతో సంబంధం లేకుండా అర్హులకు నవరత్నాల పథకాలు అందిస్తున్నామని, అదే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకతని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం సాయంత్రం మండలంలోని కోలభీమునిపాడులో వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి గడప గడపకు తిరిగి ప్రభుత్వం ద్వారా అందిన సంక్షేమ పథకాలు వివరించారు. సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కార్యక్రమం ప్రవేశపెట్టారన్నారు. పాంప్లేట్స్ ద్వారా లబ్ధిదారులకు వివరాలు చెప్పారు. ఎమ్మెల్యే కేపీకి అందరూ సంతోషంతో పూలు చల్లి హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో వంద శాతం అమలు చేసిన ఘనత సీఎంకే దక్కుతోందన్నారు. దేశంలోనే గొప్ప సచివాలయ వ్యవస్థ, వలంటీర్లను ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి అమ్మఒడి, ఆసర తదితర పథకాలన్నీ అమలయ్యేలా చూస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ప్రజలు చెప్పిన పలు సమస్యలు ఆయన ఓపికగా విని నోట్ చేసుకుని సంబంధిత శాఖాధికారులతో అక్కడికక్కడే మాట్లాడారు. గ్రామాభివృద్ధికి సహకరిస్తానన్నారు. ఎంపీపీ అరుణ చెంచిరెడ్డి, జెడ్పీటీసీ బాపన్‌రెడ్డి, సర్పంచ్ సుబ్బారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, శ్రీరాములు, కొండేపల్లి ఎంపీటీసీ కుందురు మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కొలగట్ల శివారెడ్డి, ఎంపీడీవో చందన పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయీబ్రాహ్మణులు

దర్శి: రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లోని ట్రస్టుబోర్డు మెంబర్లుగా నాయీబ్రాహ్మణులకు అవకాశం కల్పిస్తూ ఆర్డినెన్స్ తీసుకురావడంతో సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీసీ సీనియర్ నాయకుడు అన్నవరపు వెంకటరవి మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయీబ్రాహ్మణుల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారని పేర్కొన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో నాయీ బ్రాహ్మణులు తోకలు కత్తిరిస్తామంటూ అగౌరవ పరిచే విధంగా నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడితే నేడు నాయీబ్రాహ్మణులను రాష్ట్రంలోనే ఉన్నతస్థాయిలో నిలిపిన ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహనరెడ్డి నిలిచారని కొనియాడారు. సెలూన్ షాపులకు 150 యూనిట్ల వరకు సబ్సిడీపై విద్యుత్ అందించడం జగనన్న చేదోడుతో సెలూన్ షాపుల్లో పనిచేసే వారికి రూ.10 వేల సహకారం అందించటం వంటి ఎన్నో సంక్షేమ పథకాలతో నాయీబ్రాహ్మణుల జాతి రూపురేఖలు మార్చిన ఘనత వైఎస్ జగన్‌మోహనరెడ్డికే దక్కుతోందన్నారు. నాయీ బ్రాహ్మణుల అభ్యున్నతికి నిరంతరం పాటుపడే ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ సభ్యులు అనిల్, ప్రసాద్, సుబ్బారావు, శివశంకర్, హనుమంతు, రాంబాబు పాల్గొన్నారు.

మెరుగైన సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యం



కార్మికులకు ప్రోత్సాహకాలు అందిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

పొదిలి రూరల్: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు మెరుగైన సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యమని మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. పొదిలి మేజర్ పంచాయతీ నగర పంచాయతీగా అప్‌గ్రేడై రెండేళ్లయిన సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలంతా ఆరోగ్యకర పరిసరాల్లో ఆహ్లాదకరంగా నివసించాలన్నదే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. నగర పంచాయతీలో 20 వార్డులకు గాను మొత్తం 75 మంది పారిశుధ్య కార్మికులు పని చేస్తున్నట్లు చెప్పారు. ఒక్కో సచివాలయం పరిధిలో వారానికి ఒక్కసారైనా పూర్తిగా శుభ్రం చేయాలన్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. మెరుగైన పనితీరుర కనబర్చిన సిబ్బందికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అనంతరం తోట్లు, తోపుడు బండ్లు, గిన్నెలు ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ డానియేల్ జోసఫ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మారుతీరావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షురాలు ఎస్‌కే నూర్జహాన్‌బేగం, జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, మాజీ కన్వీనర్ జి.శ్రీనివాసులు, నిర్మమహేశ్వర దేవస్థానం చైర్మన్ యక్కలి శేషగిరిరావు, వినోద్, ఫిరోజ్, మందలపు శ్రీనివాసరెడ్డి, పులిగొర్ల శ్రీనివాసులు ఉన్నారు.

సంక్షేమ పథకాలు అర్హులకు అందించాలి



సిబ్బందికి సూచనలిస్తున్న పీడీ బాబూరావు

కంభం: డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.బాబూరావు మంగళవారం స్థానిక మండల సమాఖ్య కేంద్రాన్ని సందర్శించారు. జగనన్న తోడు, జగనన్న హౌసింగ్, వైఎస్సార్ చేయూత, స్త్రీనిధి, సీఐఎఫ్ తదితర అంశాలపై రివ్యూ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా పనిచేయాలన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయము - లక్కవరం

బహిరంగ వేలం ప్రకటన

ప్రకాశం జిల్లా తాళ్ళూరు మండలం, లక్కవరం గ్రామ పంచాయతీలో గల మైనర్ ఇరిగేషన్ చిన్నచెరువు నందు 2022వ సంవత్సరము నుండి 2025వ సంవత్సరము వరకు అనగా 3 సంవత్సరములు (1432, 1433, 1434, పసలీల కాలం)కు చేపలు వేసి, పెంచి పట్టుకొనుటకు హక్కుకు గాను తేది. 15-02-2023 న ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 4.00 గంటల వరకు లక్కవరం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు టెండరు కమ్ బహిరంగ వేలం పాట జరుపబడును.

షరతులు: 1. అదే రోజు గ్రామ సచివాలయం కార్యాలయం వద్ద ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు రూ. 5000/-లు చెల్లించి టెండరు ఫారం పొందవలెను. పూర్తిచేసిన టెండరు ఫారం అదేరోజు మధ్యాహ్నం 1.00 గంట వరకు మాత్రమే స్వీకరించబడును.
2. టెండరు ఫారంతో పాటు డిపాజిట్ క్రింద రూ.5,00,000/- ఏదేని **జాతీయ బ్యాంకుల నుండి పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ, లక్కవరం** వారి పేరు మీద డి.డి తీసి జత పరచవలెను.
3. బహిరంగ వేలం పాటలో పాల్గొను వారు రూ.5,00,000/- అక్షరములా ఐదు లక్షలు ముందుగా చెల్లించి బహిరంగవేలం పాటలో పాల్గొనవలెను.
4. ప్రభుత్వ మద్దతు ధర రూ. 25,00,000/-(అక్షరముల ఇరవై ఐదు లక్షలు మాత్రమే)లు ఈ చెరువు యొక్క కాలపరిమితి 2022వ సంవత్సరము నుండి 2025వ సంవత్సరము వరకు అనగా 3సంవత్సరములు (1432, 1433,1434, పసలీల కాలం) వరకు మాత్రమే.
5. బహిరంగ వేలం పాటకు డిపాజిట్లులను మధ్యాహ్నం 1.00 గంటల నుండి 3.00 గంటలకు వరకు మాత్రమే తీసుకొనబడును. ఈ వేలం పాటలో పాల్గొనేవారు రూ.5,00,000/- సాల్వెన్సీ ధృవ పత్రంను సమర్పించవలెను.
6. ఈ బహిరంగ వేలంపాటను వాయిదా వేయటకు గానీ లేదా రద్దు చేయటకు గాని గ్రామ పంచాయతీకి పూర్తి అధికారం కలదు.

నన్నం వరలక్ష్మి, సర్పంచ్ — సెల్: 9553116723
షేక్ నూరుల్లా, పంచాయతీ కార్యదర్శి — సెల్: 8374514233
గ్రామ పంచాయతీ లక్కవరం, తాళ్ళూరు మండలం, ప్రకాశం జిల్లా

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

మార్కాపురం డివిజన్
99516 02963 (మార్కాపురం)
99122 25435 (గిద్దలూరు)

Office mail : sakshiongads@gmail.com